

మేడారం వైభవం వెయ్యేళ్లు గుర్తుండేలా కృషి

- అధికారుల సమన్వయంతో జాతర విజయవంతమైంది
- వచ్చే విద్యాసంవత్సరం నుంచి ట్రైబల్ వర్సిటీలో అడ్మిషన్లు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



7

ఘనంగా తిరుగువారం

- మేడారం మహాజాతరలో చివరిఘట్టం పూర్తి
- ప్రత్యేక పూజలు చేసిన వడ్డెలు.. భారీగా హాజరైన భక్తులు
- మొక్కులు చెల్లించుకునేందుకు తరలొచ్చిన జనం


సమ్మక్కగుడిలో ముగ్గులు వేస్తున్న మహిళలు


సమ్మక్కగుడి వద్ద యాట మొక్కులు చెల్లిస్తున్న పూజారులు




వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



7

చివరి ఘట్టం ఘనంగా ముగిసింది. కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవాలైన మేడారం సమ్మక్క - సారలమ్మ మహా జాతర పరిసమాప్తమైంది. చివరి వేడుక అయిన తిరుగువారం పండుగ బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ పూజారులు ఇలవేల్పులైన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల ఆలయాలను శుద్ధి చేశారు. అలుకు పూతలతో మహిళలు తీర్చిదిద్దారు. ఇష్టదైవాలకు మొక్కుకున్నారు. ఈ సందర్భంగా పూజారులు యాటమొక్కులు తీర్చుకున్నారు. కాగా, తిరుగువారం పండుగకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో మేడారం పరిసరాలు సందడిగా కనిపించాయి. జంపన్నవాగులో స్నానం చేసి అమ్మవార్ల గద్దెలకు మొక్కుకున్నారు. - మేడారం



'మేడిగడ్డ' మే సవాల్!

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీఆర్ఎస్ బాహాబాహీ

- కాంగ్రెస్‌కు రాజకీయాస్త్రంగా పిల్లర్ల కుంగుబాటు
- ప్రతి దాడికి సిద్ధమైన 'గులాబీ'దళం
- రేపు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల 'చలో మేడిగడ్డ'
- కేటీఆర్, హరీష్‌రావు సహా కీలక నేతల రాక
- 2న కరీంనగర్ సభకు హాజరవనున్న కేసీఆర్
- లోక్‌సభ ఎన్నికల వేళ రాజుకుంటున్న మేడిగడ్డ వేడి

వరంగల్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మేడిగడ్డ పోరుగడ్డగా మారుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌పై తొలి నుంచి వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్.. అనూహ్యంగా అక్టోబరు 21న మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవటంతో దాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారాస్త్రంగా మలచుకుంది. స్వయంగా కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్‌గాంధీ మేడిగడ్డ బ్యారేజీకి వెళ్లి పరిశీలించారు. రూ.లక్ష కోట్ల వరకు ఖర్చు చేసి కట్టిన ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని కాంగ్రెస్ దుమ్మెత్తి పోస్తోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ కూడా ఎదురుదాడికి దిగుతోంది. మూడు పిల్లర్లు కూలితే ప్రాజెక్టే పనికి రాదంటున్నారని అసహనం వ్యక్తం చేస్తోంది. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్‌కు దీటుగా చలో మేడిగడ్డ పేరుతో మార్చి 1న బీఆర్ఎస్ తన ప్రజాప్రతినిధులతో కలిసి మేడిగడ్డ బ్యారేజీ పర్యటనకు సిద్ధమవుతోంది. ఇలా రెండుపార్టీల నేతలు 'మేడిగడ్డ'మే సవాల్.. తేల్చుకుందాం అంటూ మాటల తూటాలు పేలుస్తుండటం.. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి.

అందరిచూపు మేడిగడ్డ వైపే..

సుమారు రూ.98వేలకోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ అత్యంత కీలకమైనది. అయితే గత ఏడాది అక్టోబరు 21న రాత్రి బ్యారేజీలోని 7వ బ్లాక్‌లో 21వ పిల్లర్ పెద్ద శబ్దంతో కుంగిపోయింది. అసెంబ్లీ ఎన్నికల సమయం కావటంతో ప్రతిపక్షాలకు మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ప్రచారాస్త్రంగా మారింది. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. ఏకంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని నవంబరు 2న మేడిగడ్డకు తీసుకెళ్లిన కుంగిన బ్యారేజీని చూపించి, నాణ్యత లోపంతో బ్యారేజీ కుంగిందని, కాళేశ్వరం కమీషన్ల ప్రాజెక్టుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. అదే సమయంలో బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, లక్ష్మణ్ లాంటివారు సైతం మేడిగడ్డను సందర్శించి విమర్శలు గుప్పించారు. నవంబరులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మేడిగడ్డ బ్యారేజీపై మరింతగా దృష్టి పెట్టి బీఆర్ఎస్‌ను ఇరుకాటంలో పెట్టింది.

గత ప్రభుత్వ వైఫల్యాలపై కాంగ్రెస్ ఫోకస్



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత బ్యారేజీ కుంగుబాటుపై వేగంగా విచారణ మొదలైంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోడంపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్‌గా తీసుకున్నారు. ఈ వైఫల్యం వెనుక కేసీఆర్ ప్రభుత్వంలో బాధ్యులు ఎవరు అనేదానిపై ప్రధానంగా ప్రభుత్వం దృష్టిపెట్టింది. దీంతో డిసెంబరు 11వ తేదీన భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో జలసౌధలో నీటిపారుదశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్టు మొత్తం తమకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆ తరువాత 16వ తేదీన శాసన మండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మేడిగడ్డపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిస్తామని ప్రకటించారు. 17వ తేదీన నీటిపారుదలశాఖ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై సమీక్ష చేశారు. డిసెంబరు 18వ తేదీన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాళేశ్వరం చీఫ్ ఇంజనీర్లు మురళీధర్, నల్లా వెంకటేశ్వర్లు, బి.నాగేంద్రతో పాటు ఎల్అండ్‌టీ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ దేశాయ్ తదితరులతో మేడిగడ్డపై సమీక్ష నిర్వహించారు. డిసెంబరు 29వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బృందం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించి కుంగిన ప్రాంతాన్ని పరిశీలించింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఫిబ్రవరి 7వ తేదీన ప్రాజెక్టులో భాగస్వామ్యమైన ఈఎన్‌సీలు మురళీధర్, నల్లా వెంకటేశ్వర్లుపై ప్రభుత్వం వేటు వేసింది. ఫిబ్రవరి 13న సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా మేడిగడ్డలో పర్యటించారు. మంత్రులతో పాటు కాంగ్రెస్, సీపీఐ, ఎంఐఎం ఎమ్మెల్యేలతో కలిసి మేడిగడ్డను సందర్శించారు. వరుసగా ప్రభుత్వం మేడిగడ్డపై ఫోకస్ చేసింది. మేడిగడ్డ కుంగిపోవటంతో బ్యారేజీని పునరుద్ధరించటం కష్టమని, దీనికి ప్రత్యామ్నాయంగా ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టును పునరుద్ధరిస్తామనే సంకేతాలను ప్రభుత్వం ఇస్తోంది. లక్ష కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్టుతో కనీసం లక్ష ఎకరాలకు కూడా సాగు నీరు ఇవ్వలేదని కాంగ్రెస్ ఆరోపణలు చేస్తోంది.



కౌంటర్‌కు 'గులాబీ' సన్నాహాలు

మేడిగడ్డ బ్యారేజీ కుంగుపాటుపై ప్రభుత్వం వరుసగా విచారణలు, సమీక్షలు, సీఎం, మంత్రులు పర్యటనలతో కాళేశ్వరం లోపాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఫిబ్రవరి 13వ తేదీన సీపీఐ, ఎంఐఎం ఎమ్మెల్యేలను కూడా మేడిగడ్డకు తీసుకరావటంతో గులాబీ పార్టీ సందిగ్ధంలో పడింది. మౌనంగా ఉంటే కాళేశ్వరంపై ప్రభుత్వం, కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం

మిగతా 6వ పేజీలో..

టార్గెట్ ఎంపీ ఎన్నికలు

వచ్చే లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు వ్యూహాత్మంగా మేడిగడ్డ బ్యారేజీ అంశాన్ని తెరపైకి తెస్తున్నాయనే ప్రచారం సాగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, జహీరాబాద్, నల్లగొండ, భువనగిరి లోక్‌సభ పరిధిలోని రైతాంగానికి సాగు నీరు అందాల్సి ఉంది. ప్రస్తుతం మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవటంతో ఎత్తిపోతలు నిలిచిపోయాయి. అంతేకాకుండా ప్రాజెక్టు పనులు కూడా నిలిచి పోయాయి. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు పనికిరాదని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం ప్రజల్లోకి వెళుతుండటంతో గులాబీ పార్టీ కౌంటర్ పాలిట్రిక్స్‌లోకి దిగింది. మూడు పిల్లర్లను పునరిద్ధరిస్తే సరిపోతుందని, కేసీఆర్‌కు పేరు రావద్దని కాంగ్రెస్ నాటకాలు ఆడుతోందని ఆరోపిస్తు ఎన్నికల్లో ప్రచారానికి సిద్ధం అవుతోంది. దీంతో మేడిగడ్డ బ్యారేజీ ఎన్నికల పోరుకు అడ్డగా మారిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.


పూజలు చేస్తున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జాటోత్ రాంచంద్రునాయక్

కాంగ్రెస్‌తో లంబాడాలది విడదీయలేని బంధం

- సేవాలాల్ మందిర నిర్మాణానికి కృషి చేస్తా
- రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలు పక్కా.
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మరిపెడ, ఫిబ్రవరి 28 : కాంగ్రెస్ పార్టీతో లంబాడీలకున్న బంధం విడదీయలేనిదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపాలిటీలో బుధవారం సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన భోగ్ భండారో కార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ గిరిజన జాతి కోసం అహర్నిశలు శ్రమించి, వారికి ఆరాధ్యుడిగా నిలిచారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సేవాలాల్ జయంతిని పండుగ రోజుగా గుర్తించి, ఆప్షనల్ హాలీ డేగా ప్రకటించారన్నారు. కాంగ్రెస్ పార్టీతో ఇక్కడి గిరిజనులకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్‌సౌకర్యం, ఆరోగ్య బీమా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు, రూ.500 లకే సిలిండర్, గృహజ్యోతి కింద 200 యూనిట్లకు జీరో బిల్ అమలు చేశామన్నారు. నియోజకవర్గంలో సంత్‌సేవాలాల్ మహరాజ్ మందిరం నిర్మాణానికి ప్రభుత్వ నిధుల మంజూరికి కృషిచేస్తూ, వ్యక్తిగత సహాయం అందిస్తానన్నారు.

లంబాడీల ఆరాధ్యుడు సేవాలాల్

- ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

లంబాడీల ఆరాధ్యుడు సేవాలాల్‌మహరాజ్ అని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. గిరిజనుల కోసం సేవాలాల్ మహరాజ్ చేసిన కృషి మరవలేనిదన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ లంబాడీ ఐక్యంగా ఉండి, ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాక్షించారు. గత కేసీఆర్ ప్రభుత్వం గిరిజనుల మధ్య చిచ్చుపెట్టిందన్నారు. అనంతరం కేంద్ర మాజీమంత్రి బలరాంనాయక్, ఆదివాసీ జాతీయ వైస్‌చైర్మన్ బెల్లయ్యనాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సునావత్ రాధ, లక్ష్మీబాయి, వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి, పెండ్లి రఘువీర్‌రెడ్డి, అంబరీష, తాజుద్దీన్, కె.రవీందర్‌రెడ్డి, అంబటి వీరభద్రం నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ సుధాకర్, తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో రేవతి, మాజీ సర్పంచ్ లక్ష్మీపతి పాల్గొన్నారు. కాగా, వివిధ పాఠశాలల విద్యార్థుల నృత్యాలు సభికులను అలరింపచేశాయి. సేవాలాల్ చిత్ర పటంతో మరిపెడ పురవీధుల్లో రథయాత్ర నిర్వహించారు.

డ్రా పద్ధతిన షాపుల ఎంపిక

- మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 28 : జిల్లా కేంద్రంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్‌లో డ్రా పద్ధతిన కూరగాయల వ్యాపారులకు షాపులను కేటాయించనున్నట్లు మునిసిపల్ చైర్మన్ పాల్వా యి రాంమోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో బుధవారం కూరగాయల వ్యాపారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మానుకోట పట్టణంలోని తొర్రూరు బస్టాండ్ సమీపంలో కూరగాయల మార్కెట్ నిర్మాణ క్రమంలో అక్కడి నుంచి షాపులను గాంధీపార్కుకు మార్చడం జరిగిందని చెప్పారు.

ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ నిర్మాణం పూర్తయిందని అందులోకి త్వరలోనే కూరగాయల మార్కెట్‌ను మార్చనున్నట్లు వివరించారు. డ్రా పద్ధతిన షాపులను కేటాయిస్తామని తెలిపారు. అనంతరం కూరగాయల వ్యాపారులు, అధికారులతో కలిసి మోడల్ మార్కెట్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ కిషోర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాజేష్, వెంకటాద్రి పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే మోదీ లక్ష్యం

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి



మానుకోటలో మాట్లాడుతున్న గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 28: భారత దేశంలో పేదరికాన్ని లేకుండా చేయడమే ప్రధాని మోదీ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. దేశాన్ని ఓ వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధితో ప్రపంచదేశాలతో ఇండియా పోటీ పడుతున్నారని వివరించారు. గార్లలో బుధవారం ప్రారంభమైన విజయ సంకల్పయాత్ర డోర్నకల్, మరిపెడ, నర్సింహులపేట, దంతాలపల్లి మీదుగా మహబూబాబాద్‌కు బుధవారం రాత్రి చేరుకుంది. మానుకోటలోని తహసీల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ భారత్‌లో 11 కోట్ల మంది లబ్ధిదారులకు ఉజ్వల గ్యాస్‌ను అందించారని చెప్పారు. తాగునీరు లేని గ్రామాలు, గూడాల్లో దేశవ్యాప్తంగా 12 కోట్ల మందికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం జరిగిందన్నారు. కేంద్రప్రభుత్వం ప్రధాన అవాస్ యోజన కింద నాలుగు కోట్ల డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లును కూడా నిర్మించలేదని చెప్పారు. విశ్వకర్మ పేరుతో 18 రకాల కల వృత్తుల వారికి శిక్షణ ఇస్తూ వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు ఎరువులను సబ్సిడీ కింద అందిస్తూ ఆదుకున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమేనని ప్రేమేందర్‌రెడ్డి చెప్పారు.

దాచుకోవడం, దోచుకోవడం కాంగ్రెస్ నైజం

- బీజేపీ క్రమశిక్షణ సంఘం రాష్ట్ర చైర్మన్ ధర్మారావు

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దేశ సంపదను దోచుకుని దాచుకోవడమే ఆ పార్టీ నైజమని బీజేపీ క్రమశిక్షణ సంఘం రాష్ట్ర చైర్మన్ మార్తినేని ధర్మారావు విమర్శించారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో గిరిజన ఆదివాసీలు ఎక్కువగా ఉన్నారని, ఈ ప్రాంతం నుంచి ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తే మరిన్ని నిధులు తీసుకువచ్చి ఈ పార్లమెంట్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు యలమంచి వెంకటేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో చాడ శ్రీనివాస్‌రెడ్డి, భైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, చింతలపుడి భాస్కర్‌రెడ్డి, నూకల వెంకటనారాయణ రెడ్డి, యాప సీతయ్య ఎడవెల్లి రాజవర్ధన్‌రెడ్డి, రాచకొండ కొమురయ్య, గుగ్గిళ్ల పీరయ్య, ముస్కు శ్రీనివాస్ రెడ్డి,సింగారపు సతీష్, వేముల కొమ్మాల్‌రెడ్డి, నాయిని ధర్మారెడ్డి, మొసంగి మురళి, ధర్మారపు వెంకన్న, ఆకుల శ్రీనివాస్, రాజమౌళిగౌడ్, శశివర్ధన్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, నాగమణి, లక్ష్మణ్‌నాయక్, సురేందర్ పాల్గొన్నారు.


చిన్నగూడూరు మండలం జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల సైన్స్ వేడుకలో భాగంగా సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఈవో రామారావు

ఘనంగా సైన్స్ దినోత్సవం

- సీవీ రామన్ చిత్రపటాలకు నివాళి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28 : జిల్లా వ్యాప్తంగా బుధవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, చనివాళులర్పించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్‌లను ప్రదర్శించారు. చ్నిగూడూరు మండలం జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో డీఈవో రామారావు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్‌లు ఆకట్టుకున్నాయి. పాఠశాలల్లో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్స్ ప్రత్యేకాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డాక్టర్ గురునాథరావుకు సన్మానం

మహబూబాబాద్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, నేషనల్ గ్రీన్‌కోర్ కో-ఆర్డినేటర్, విజ్ఞానశాస్త్ర-పర్యావరణ విద్యాపరిశోధకుడు వి.గురునాథరావును ఘనంగా సన్మానించారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని పింగిలి కళాశాలలో తెలంగాణ విజ్ఞానశాస్త్ర సాంకేతిక మండలి, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ దినోత్సవ వేడుకలో గురునాథరావును రాష్ట్రప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్, కలెక్టర్ సిక్తాపట్నాయక్ ప్రశంసాపత్రాన్ని అందజేసి, సన్మానించారు. టీఎస్‌సీసీఎస్‌టీ సభ్యుడు నరేష్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సైంటిస్ట్ ప్రసన్నకుమార్, ప్రొఫెసర్ చంద్రమౌళి పాల్గొన్నారు. ప్రశంసాపత్రం అందుకున్న గురునాథరావును మహబూబాబాద్ డీఈవో రామారావు, జడ్పీహెచ్ఎస్ పెనుగొండ హెచ్ఎం యాదగిరి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

ఇంటర్ వార్షిక పరీక్షలు షురూ

- జిల్లాలో 4,935 మంది విద్యార్థులకు గాను 4,573 హాజరు
- ఎగ్జామ్ సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28 : జిల్లాలో ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సెకండ్ ల్యాంగ్వేజ్ తెలుగు, సంస్కృతం, హిందీ ఎగ్జామ్స్‌తో షురూ అయ్యాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 19 సెంటర్లలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. నిర్ణీత సమయానికంటే గంట ముందుగానే సెంటర్లకు రావాలని, నిమిషం ఆలస్యమైనా వెనక్కి పంపిస్తామనే అధికారుల ఆదేశాలతో విద్యార్థులు ముందుగానే చేరుకున్నారు. ఆయా కేంద్రాల్లో గేట్లవద్ద ఒక్కొక్కరిని తనిఖీ చేస్తూ హాల్ టిక్కెట్లను పరిశీలించి, పరీక్ష హాలులోకి అనుమతించారు. ప్రథమ సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ (తెలుగు, హిందీ, సంస్కృతం) పరీక్షకు జిల్లాలో 4,935 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 4,573 మంది పరీక్ష రాశారు.

ఇంటర్మీడియట్ జనరల్ విద్యార్థులు 3,911కి గాను 3,656 మంది హాజర య్యారు. వొకేషనల్ విభాగంలో 1,024కి గాను 917 మంది పరీక్ష రాశారు. పోలీస్‌స్టేషన్లలో ఉన్న పరీక్ష పత్రాలను ఉదయం 8గంటలకు చీఫ్‌సూపరిండెంట్లు, పోలీసుల పర్యవేక్షణలో ఆయా కేంద్రాలకు తీసుకు వెళ్లారు. పరీక్ష పత్రాలను ఆయా కేంద్రాల్లోని సీసీ కెమెరాల నిఘా, చీఫ్‌సూపరిండెంట్ల పర్యవేక్షణలో విడుదల చేసిన

మిగతా 8వ పేజీలో..


మహబూబాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ డేవిడ్

జులాజికల్ పార్కు తనిఖీ

సుబేదారి, ఫిబ్రవరి 28: హనుమకొండలోని కాకతీయ జులాజికల్ పార్కును రాష్ట్ర పర్యావరణ, అటవీ, టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎ. వాణీప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. జులాజికల్‌పార్కుతో పాటు హరితనిధి, కేయూ నర్సరీని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెక్రెటరీ వాణీప్రసాద్ జూపార్కు అధికారులకు, సిబ్బందికి వన్యప్రాణుల సంరక్షణకై పలు సూచనలు చేశారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంట ఫారెస్టు అధికారులు శివానీ డోగ్రా, బి. లావణ్యతో పాటు ఎఫ్‌ఆర్‌వోలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

శివరాత్రికి ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనం



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న భద్రకాళి శేషు, రాకేష్‌రెడ్డి

కాళోజీ జంక్షన్, ఫిబ్రవరి 28: సనాతన ధర్మ విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పడానికి శివరాత్రికి ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు భద్రకాళి అమ్మవారి ప్రధానార్చకుడు శేషు అన్నారు. ప్రతీ ఏటా నిర్వహించినట్లుగానే ఈ యేడు ఇండస్ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని హయగ్రీవచారి గ్రౌండ్‌లో మహా శివరాత్రి ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి చైతన్యవంతమైన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శేషుతో పాటు ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్‌రెడ్డి, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి చేతుల మీదుగా సమ్మేళన కరపత్రాన్ని ఆవిష్కరించారు. పరశివుడి ఔనత్యాన్ని చాటడానికి ఇండస్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఓరుగల్లు శివతత్వానికి పెట్టిన పేరని అలాంటి నగర విశిష్టతను తెలియజేయడమే ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్న విశిష్ట వ్యక్తులకు కాకతీయ పురస్కారం ఇచ్చి గౌరవించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ పార్వతి కల్యాణం, బ్రహ్మ శ్రీ గంగాధర శాస్త్రి, రాధామనోహర్ దాస్ ప్రవచనాలు, సప్తహారతి, పేరిణి శివతాండవంతో పాటు ప్రముఖ సినీ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్, శరణ్ అర్జున్, వివిధ సినీ జానపద కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఇంకా మహా శివరాత్రి కార్యక్రమ నిర్వాహక కో ఆర్డినేటర్ కత్తుల అభిషేక్, వెలగందుల దీపక్ తదితరులు పాల్గొన్నారు.

'మేడిగడ్డ' మే సవాల్!

(5వ పేజీ తరువాయి)

ప్రజల్లోకి వెళుతోందని, కౌంటర్ అటాక్ చేయాలని గులాబీ పార్టీ భావిస్తోంది. దీంతో మార్చి 1వ తేదీన చలో మేడిగడ్డ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కాళేశ్వ రం ప్రాజెక్టు అంటే కేవలం మేడిగడ్డ బ్యారేజీ మాత్రమే కాదని వాదిస్తోంది. కేవలం మూడు వేల కోట్లు వెచ్చించిన మేడిగడ్డ బ్యారేజీలోని మూడు పిల్లర్లు కుంగితే.. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పనికి రాదని కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తోం ది. బీఆర్‌ఎస్ ఆరోపిస్తోంది. కుంగిన పిల్లర్లను మరమ్మతు చేసి, కాళేశ్వరం ద్వారా రైతులకు సాగు నీరు అందించాలని బీఆర్‌ఎస్ డిమాండ్ చేస్తూ చలో మేడిగడ్డ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులతోపాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి మేడిగడ్డ పర్యటనకు గులాబీ పార్టీ ప్లాన్ చేస్తోంది. మార్చి 2వ తేదీన కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించి కాంగ్రెస్‌కు కౌంటర్ ఇవ్వాలని భావిస్తోంది. ఈ సభలో స్వయంగా కేసీఆర్ మేడిగడ్డపై మాట్లాడనున్నారు. అక్టోబరు 21న మేడిగడ్డ బ్యారేజీ కుంగితే.. అప్పటి నుంచి ఈ ఘటనపై కేసీఆర్ స్పందించలేదు. అయితే కరీంనగర్ సభలో కేసీఆర్ మేడిగడ్డపై మాట్లాడనుండటంతో గులాబీ శ్రేణుల్లో ఆసక్తికరంగా మారింది.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
8.00,11.15,2.30,6.00,9.30

దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,11.15,2.30,6.00,9.30

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,6.00

మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట 11.15,6.15

DM UNIVERSAL STUDIOS THRO 9030161717


రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

A NEW ERA BLOCKBUSTER నేడే చూడండి



సప్తగిరి 70 ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మార్చి 2న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
8.00,11.15,2.30,6.00,9.30

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి- కూకట్‌పల్లి

రేపే బ్రహ్మాండమైన విడుదల



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.30am
INOX నెక్సస్ సత్య - కవాడిగూడ 2.00pm

NTR CINEMAS 9030161717

రేపే బ్రహ్మాండమైన విడుదల




ONE MEDIA 7799090708

మార్చి 2న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound



AMB CINEMAS GACHHIBOWLI
PRASADS MULTIPLEX NTR GARDENS
SUJANA FORUM PRISTAGE MALL - KPHB | CENTRAL MALL - PANJAGUTTA | GVK ONE - BANJARA HILLS | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA |
MANTRA MALL - ATTAPUR





ఘనంగా తిరుగువారం





మేడారం మహాజాతరలో చివరిఘట్టం పూర్తి

ప్రత్యేక పూజలు చేసిన వడ్డెలు.. భారీగా హాజరైన భక్తులు

మేడారం, ఫిబ్రవరి 28 : మేడారం మహాజాతర అత్యంత వైభవంగా జరిగింది. ఈ క్రమంలో సంప్రదాయం ప్రకారం చివరిఘట్టంగా నిర్వహించే తిరుగువారం పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వనదేవతలకు వడ్డెలు (పూజారులు) ప్రత్యేక పూజలు చేశారు. గద్దెలు, గ్రామంలోని గుడిని శుద్ధి చేశారు. ఆడపడుచులు.. అలుకుపూతలతో రంగురంగుల ముగ్గులు వేసి అందంగా అమ్మవార్ల గద్దెలను అలంకరించారు. అనంతరం డోలు వాయిద్యాల నడుమ తల్లులకు ధూపదీప నైవేద్యాలు సమర్పించగా.. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని యాటమొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం తల్లుల వన ప్రదేశాలకు వెళ్లి రహస్య పూజలు చేశారు. కన్నెపల్లిలో సారలమ్మ గుడిలో మేడారంలో సమ్మక్క గుడిలో, కొండాయిలో గోవిందరాజు గుడిలో, పునుగొండ్లలో పగిడిద్దరాజు గుడిలో ఈ పూజలు జరగ్గా.. పూజారులు కుటుంబీకులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ఉపాధ్యక్షుడు కాక సారయ్య, పూజారులు కాక కిరణ్, కాక వెంకటేశ్వర్లు, సిద్దబోయిన మునీందర్, అరుణ్, అనిల్, కొక్కెర కృష్ణయ్య, రమేష్, పూర్ణచందర్, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.

ముగిసిన జాతర.. భారీగా తరలొచ్చిన భక్తులు

ఈ నెల 7న గుడిమెలిగే పండుగ మొదలుకొని 14న మండమెలిగే పండుగ, 21, 22న వన దేవతలు గద్దెలకు చేరడం, 23న భక్తుల మొక్కులు, 24న వన ప్రవేశం జరిగింది. తదుపరి బుధవారం జరిగే తిరుగు జాతర పండుగ ముగియగా.. తిరుగువారం రోజున కూడా తల్లులు ఇక్కడే కొలువు దీరి ఉంటారనే నమ్మకంతో భక్తులు మేడారానికి పోటెత్తారు. సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు జంపన్న వాగులో స్నానాలు ఆచరించి తల్లులకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



సమ్మక్కగుడిలో ముగ్గులు వేస్తున్న మహిళలు



సమ్మక్కగుడిలో పూజలు చేస్తున్న వడ్డెలు

ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే

మీ భరతం పడతా

- అమ్మను అడ్డుపెట్టుకుని పొన్నం రాజకీయం చేస్తున్నాడు
- పీవీ ఇంటికెళితే కడుపు మండిన కాంగ్రెసోళ్లు నాపై కోడిగుడ్ల దాడి చేశారు
- పాదయాత్రలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్



ఎల్కతుర్తి, ఫిబ్రవరి 28 : ఇచ్చిన హామీ మేరకు 100రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయకపోతే ఆ పార్టీ నాయకుల భరతం పడతానని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ హెచ్చరించారు. ఆయన చేపట్టిన ప్రజాహిత పాదయాత్ర బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో కొనసాగి.. రాత్రికి ఎల్కతుర్తి మండలంలోకి చేరుకుంది. మండలంలోని గోపాల్‌పూర్, చింతలపల్లి, దామెర, ఎల్కతుర్తి, సూరారం, దండేపల్లి గ్రామాల్లో పాదయాత్ర సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. పదేళ్లలో కేసీఆర్ రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్ల అప్పులు చేస్తే అధికారం వచ్చిన 80రోజుల్లోనే కాంగ్రెసోళ్లు రూ.10వేల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజలు కాంగ్రెస్ నాయకులను తరిమి కొడతారని, తెల్ల రేషన్‌కార్డులున్న వారికే గ్యారెంటీలను అందిస్తామని చెప్పడం ప్రజలను తప్పు దోవ పట్టించడమేనని విమర్శించారు. రేషన్ కార్డులే ఇవ్వని ప్రభుత్వం గ్యారెంటీలను ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. రాముడి జన్మస్థలాన్ని ప్రశ్నించే వాళ్లను నేను నిలదీస్తే.. తన తల్లిని అవమానించానంటూ.. తల్లిని అడ్డుపెట్టుకుని ఈ ప్రాంత మంత్రి రాజకీయం చేస్తున్నాడని మంత్రి పొన్నం ప్రభాకర్‌పై పరోక్ష ఆరోపణలుచేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తే అది ఆయన విజ్ఞతేనని, ఏ మూర్ఖుడు కూడా అమ్మను అడ్డుపెట్టుకుని విమర్శలు చేయరని గుర్తుచేశారు. ఈ ప్రాంతానికి చెందిన మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు మృతి చెందితే ఆయన భౌతిక కాయాన్ని కూడా పూర్తిగా కాలనీయని పరిస్థితి తీసుక వచ్చిన చరిత్ర కాంగ్రెస్ వాళ్లది కాదా అని ప్రశ్నించారు. అలాంటి వ్యక్తి సేవలను గుర్తించి.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పీవీ నర్సింహారావుకు భారతరత్నను ప్రకటించి గౌరవించిందన్నారు. అలాంటి వ్యక్తి కుటుంబాన్నికలిసేందుకు స్వగ్రామానికి వెళ్లితే కడుపు మండిన కాంగ్రెస్ నాయకులు తనపై కోడి గుడ్లతో దాడిచేశారని, రాళ్లు, కోడి గుడ్ల దాడులకు తాను భయపడే వ్యక్తిని కాదని, తనను అనవసరంగా గెలికారని, తాను కేసీఆర్‌కే భయపడలేదన్నారు. గతంలో కేసీఆర్ తెలంగాణను నాశనం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సర్వనాశం చేయడానికి కంకణం కట్టుకుందని మండిపడ్డారు. అగ్ర వర్ణ పేదలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా కేంద్రంలో 27 మంది బీసీలను, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను కేంద్ర మంత్రులకు పట్టం కట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కిందన్నారు. కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, నియోజక వర్గ నేతలు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, గుజ్జ సత్యనారాయణరావు, మండల పార్టీ అధ్యక్షుడు కుడితాడి చిరంజీవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంజయ్ కాన్వాయ్‌పై

కోడిగుడ్లతో దాడి

- హనుమకొండ జిల్లా వంగరలో ఉద్రిక్తత



వంగరలో పోలీసులపై అసహనం వ్యక్తం చేస్తున్న ఎంపీ బండి సంజయ్ (ఇన్‌సెట్‌లో కోడి గుడ్ల దాడిలో కింద పడిన గుడ్డు)

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 28: ప్రజాహిత పాదయాత్రలో భాగంగా మంగళవారం రాత్రి సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం నుంచి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోకి అడుగుపెట్టిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ కొత్తకొండలోని హరితహోటల్‌లో రాత్రి బసచేశారు. అయితే పీవీకి భారతరత్న వచ్చిన నేపథ్యంలో బుధవారం ఉదయం ఆయన వంగరలోని పీవీ కుటుంబ సభ్యులను కలిసి.. పీవీ ఇంట్లోని పీవీ విగ్రహానికి నివాళులర్పించి, పీవీ మనువడు ఎన్వీ సుభాష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వంగర నుంచి భీమదేవరపల్లికి వెళ్తుండగా వంగర బస్టాండ్ సమీపంలో బండి సంజయ్ కాన్వాయ్‌పై గుర్తుతెలియని వ్యక్తులు కోడిగుడ్లు విసిరారు.

ఈ క్రమంలో బండి సంజయ్ పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి తాను బస చేసిన కొత్తకొండ హరిత హోటల్ వద్ద వందలాది మంది పోలీసులు మోహరించారని, కానీ బుధవారం తాను వంగరలో పీవీ ఇంటికి వెళ్లివస్తుండగా తన కాన్వాయ్‌పై కోడిగుడ్ల దాడి జరగడం తీవ్ర బాధాకరమన్నారు. పోలీసుల వైఫల్యంతోనే తన కాన్వాయ్‌పై కోడిగుడ్ల దాడి జరిగిందని ఆరోపించారు. పోలీసులు, ఇంటెలిజెన్స్ వైఫల్యమే దీనికి కారణమన్నారు. తమ కార్యకర్తలు బుధవారం ఉదయం వంగరలో అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉందని అప్రమత్తం చేసినా పోలీసులు పట్టించుకోలేదన్నారు. దీంతో తన కాన్వాయ్‌పై కోడిగుడ్ల దాడి జరిగిందని ఆరోపించారు. తనకు పోలీసుల బందోబస్తు అవసరం లేదని, తమ కార్యకర్తలకే తనకు రక్షణగా ఉంటారని, పోలీసులు తిరిగి వెళ్లిపోవాల్సిందిగా ఆయన కోరారు. ఆ తర్వాత అక్కడి నుంచి బండి సంజయ్ వెళ్లిపోగా.. కోడిగుడ్ల దాడి జరిగిన క్రమంలో వంగరలో ఉద్రిక్తత ఏర్పడింది.

మేడారం వైభవం వెయ్యేళ్లు గుర్తుండేలా కృషి

- అధికారుల సమన్వయంతో జాతర విజయవంతమైంది
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క వెల్లడి



ములుగు కలెక్టర్, ఎస్పీలను సన్మానిస్తున్న మంత్రి సీతక్క

ములుగు, ఫిబ్రవరి 28: మేడారం సమ్మక్క, సారలమ్మల చరిత్ర, మహాజాతర వైభవం వెయ్యేళ్లు గుర్తుండేలా కృషి చేస్తామని, జాతర సమగ్రాభివృద్ధికి పక్కాప్రణాళిక రూపొందిస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లాలో పర్యటించిన సీతక్క జాకారంలోని వైటీసీ భవనాన్ని పరిశీలించారు. రామప్ప నుంచి లక్నవరం సరస్సులోకి గోదావరి జలాల తరలింపుపై జిల్లా కలెక్టర్, నీటిపారుదలశాలక అధికారులతో చర్చించారు. ఆ తర్వాత మేడారం జాతర విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ములుగులోని గిరిజన భవన్‌లో కృతజ్ఞత సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. తన 24ఏళ్ల రాజకీయ జీవితంలో పలుమార్లు మేడారం జాతర నిర్వహణను పరిశీలించానని, కానీ, తొలిసారి ప్రభుత్వ ప్రతినిధిగా ప్రత్యక్షంగా జాతరను జరిపించే అవకాశం లభించడం తన అదృష్టమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కొద్దిరోజులకే వచ్చిన మేడారం జాతరకు రెండు దఫాలుగా రూ.105కోట్ల నిధులు విడుదల చేసి యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేశామని, కలెక్టర్, ఎస్పీ, అన్నిశాఖల అధికారులను సమన్వయం చేసుకొని జాతరను విజయవంతంగా నిర్వహించగలిగామన్నారు. కొన్ని లోపాలు తలెత్తాయని, వాటిని వచ్చే జాతరలో పునరావృతం కాకుండా ఇప్పటి నుంచే చర్యలు చేపడుతామని, జాతర సమగ్రాభివృద్ధి, భక్తులకు శాశ్వత ప్రాతిపదికన మౌలిక సదుపాయాల కల్పనకోసం ప్రణాళిక రూపొందిస్తామన్నారు. అధికారుల అనుభవాలను పుస్తక రూపంలో పొందుపరుస్తామని, గత జాతరతో పోల్చుకుంటే ఈసారి భక్తుల సంఖ్య పెరిగిందని, అయినా అధికారుల సమయస్ఫూర్తితో వ్యవహరించి వసతులు కల్పించారన్నారు. జాతీయ గిరిజన విశ్వవిద్యాలయంలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని, తరగతుల నిర్వహణకు జాకారంలోని వైటీసీ భవనంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు వెల్లడించారు. ఇందుకోసం పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిధుల కేటాయింపునకు సీఎం అంగీకరించారని, యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతామన్నారు. రామప్ప-లక్నవరం గ్రావిటీ కెనాల్ కోసం భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ... మీడియాలో విస్తృత ప్రచారం జరగడంతో మేడారం జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారని, కవరేజీ కోసం నూతనంగా మీడియా టవర్‌ను నిర్మించామన్నారు. ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ.. స్వల్ప ట్రాఫిక్‌జామ్ మినహా జాతరను సక్సెస్ చేశామని, శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా, గద్దెలు, జాతర పరిసరాల్లో రద్దీ నియంత్రణపై పక్కాగా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క, కలెకర్, ఎస్పీ, ఆయా శాఖల అధికారులు, ములుగు జిల్లా మీడియా ప్రతినిధులను జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్, మేడారం ఈవో రాజేంద్రం, పౌరసంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్, ములుగు డీపీఆర్‌వో ఎమ్డీ.రఫిక్, ములుగు డీఎస్పీ రవీందర్, తహసీల్దార్ విజయభాస్కర్, ఇన్‌చార్జి డీపీవో తుల రవి, సీఐ రంజిత్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖలో భారీగా బదిలీలు

హనుమకొండ, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి): రానున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రెవెన్యూశాఖలో పెద్ద ఎత్తున బదిలీలు జరిగా యి. బుధవారం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిత్తల్ ఈ మేరకు ఉత్తర్వులను జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 40మంది రెవెన్యూ అధికారులు బదిలీ అయ్యారు. సుదీర్ఘకాలం పాటు ఒకే చోట పని చేస్తున్న అధికారులకు స్థాన చలనం జరిగింది. సూర్యాపేట అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా పనిచేస్తున్న అక్రమాడ వెంకట్ రెడ్డిని హనుమకొండ అడిషనల్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు.

హనుమకొండ అడిషనల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ సీహెచ్ మహేందర్‌జీ ములుగు అడిషనల్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ప్రస్తుతం ములుగు అడిషనల్ కలెక్టర్‌గా పని చేస్తున్న స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డి.వేణుగోపాల్ భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ కలెక్టర్‌గా, పరకాల ఆర్‌డీవోగా పని చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డి కల్లూరు ఆర్‌డీవోగా, ఆదిలాబాద్ ఆర్‌డీవోగా పని చేస్తున్న స్రవంతి బ్రహ్మరౌతు వరంగల్ ఆర్‌డీవో, ఆర్మూర్ ఆర్‌డీవోగా పని చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ టి.వినోద్‌కుమార్ భూపాలపల్లి ఎల్‌ఏ అండ్ ఆర్‌ఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, భూపాలపల్లి ఆర్‌డీవోగా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ కె.రమాదేవి మెదక్ ఆర్‌డీవోగా, వరంగల్ ఆర్‌డీవోగా పని చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ ఎం.వాసుచంద్ర నారాయణపేట్ ఆర్‌డీవోగా, స్టేషన్‌ఘనపూర్ ఆర్‌డీవోగా పని చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ వి రామ్మూర్తి ఏటూరునాగారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (గిరిజన సంక్షేమం)గా, హనుమకొండ ఆర్‌డీవోగా పని చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ ఎల్.రమేష్ సిరిసిల్ల ఆర్‌డీవోగా బదిలీ చేశారు.

హైదరాబాద్ స్పెషల్ ఎగ్జిగ్యూటివ్ మెజిస్ట్రేట్‌గా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ డి.కొమురయ్య జనగామ ఆర్‌డీవోగా, జనగామ ఆర్‌డీవోగా పని చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ మురళీకృష్ణారెడ్డి హైదరాబాద్ సెక్రెటరియేట్‌లో అధికార భాష ఇన్స్‌పెక్టింగ్ ఆఫీసర్‌గా, ఏటూరునాగారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (టీడబ్ల్యు) డిప్యూటీ కలెక్టర్ డీఎస్ వెంకన్న స్టేషన్‌ఘనపూర్ ఆర్‌డీవోగా, నారాయణ్‌ఖేడ్ ఆర్‌డీవోగా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ ఎస్.వెంకటేశ్ హనుమకొండ ఆర్‌డీవోగా, భూపాలపల్లి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్‌ఏ, ఆర్‌అండ్‌ఆర్‌గా పనిచేస్తున్న కె.నారాయణరెడ్డి పరకాల ఆర్‌డీవోగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మల్టీజోన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ల ట్రాన్స్‌ఫర్

హనుమకొండ క్రైం, ఫిబ్రవరి 28: రాష్ట్ర పోలీసు విభాగం మల్టీ జోన్ -1 పరిధిలో ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ మల్టీ జోన్ -1 ఐజీ ఏవీ రంగనాథ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జోన్ పరిధిలో 65 మందిని బదిలీ చేయగా పోలీసు కమిషనరేట్ నుంచి 7 గురు బదిలీ అయ్యారు.

పేరు	ప్రస్తుతం	బదిలీ
ఒ. రమేష్	వరంగల్ ఎస్బీ	కరీంనగర్ - 2 టౌన్
సీహెచ్ శ్రీధర్	వరంగల్	సరెండర్ మల్టీ జోన్ -1
ఎన్.వెంకట్రాంనాయక్	వరంగల్	సరెండర్ మల్టీ జోన్ -1
బి. శంకర్	సీసీఎస్ వరంగల్	సరెండర్ మల్టీ జోన్-1
ఎం. శివకుమార్	సిద్దిపేట	వరంగల్ కమిషనరేట్
ఎస్. రవికుమార్	మల్టీజోన్ -1	వరంగల్ కమిషనరేట్
పులి వెంకటి	వరంగల్	హుజూరాబాద్ రూరల్








పగిడిద్దరాజు ఆలయంలో శుద్ధి చేసిన గద్దె

పగిడిద్దరాజు జాతర ప్రారంభం

గంగారం, ఫిబ్రవరి 28 : పూనుగొండ్లలో బుధవారం పగిడిద్దరాజు జాతరను పెనక వంశస్థులు ఆదివాసీల సంప్రదాయాల నడుమ ప్రారంభించారు. ఉదయం నుంచి ఉపవాస దీక్షలు ఆచరించి ఆలయంలో మండెమెలుగుట కార్యక్రమం చేసి రహస్య పూజలు చేశారు. సాయంత్రం సమీపంలోని పగిడిద్దరాజు కొలువైన గుట్ట నుంచి వనం తీసుకు వచ్చి పూజలు చేస్తామని ప్రధాన పూజారి పెనక రాజేశ్వర్ తెలిపారు. కార్యక్రమంలో పెనక పురుషోత్తం, పెనక రాజేశ్వర్, లక్ష్మీనర్సు తదితరులు పాల్గొన్నారు.

పుట్టల మేడారం జాతర షురూ


గుడిలో వనాన్ని ప్రతిష్ఠించిన పూజారులు

కొత్తగూడ, ఫిబ్రవరి20 : ఓటాయిలో పుట్టల మేడారం జాతర బుధవారం ప్రారంభమైంది.ఉదయం శివసత్తులు పూనకాలు ఊగుతుండగా, డప్పు వాయిద్యాలు మోగిస్తుండగా పూజారులు, భక్తులు అడవి నుంచి వనం (వెదరు)ను తీసుకువచ్చి గుడిలో ప్రతిష్ఠించారు. సాయంత్రం సారలమ్మ దేవతను తీసుకువచ్చి గుడిలోని గద్దెపై ప్రతిష్ఠించారు. సమ్మక్క పూజారి దనసరి శ్రీరాములు, సారలమ్మ పూజారి సిద్ధబోయిన ఎల్లయ్య, వనం పూజారి గట్టి సత్యం, జాతర నిర్వహణ కమిటి అధ్యక్షుడు బుగ్గల సురేష్, కార్యదర్శి దనసరి సాయి, ఉపాధ్యాక్షుడు దనసరి సమ్మక్క, పోలబోయిన కోమల, కోశాధికారి ఈక ప్రభాకర్, భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కురవి, ఫిబ్రవరి28 : అయ్యగారిపల్లి వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుగులోతు అఖిల్ (20) అనే యువకుడు మృతి చెందాడు. ఎస్సై గోపి తెలిపిన వివరాల ప్రకారం. మరిపెడ మండలం అనేపురం శివారు వెంకట్యాతండాకు చెందిన గుగులోతు అఖిల్ అదే గ్రామానికి చెందిన గుగులోతు అశోక్‌తో కలిసి మహబూబాబాద్‌లో ఓపెన్ డిగ్రీ పరీక్ష రాసేందుకు వస్తున్నాడు. అశోక్ ద్విచక్రవాహనం నడుపుతుండగా అఖిల్ వెనుక కూర్చున్నాడు. ఒక్కసారిగా ద్విచక్రవాహనం అదుపు తప్పడంతో రోడ్డుపక్కన ఉన్న రెయిలింగ్‌కు అశోక్ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. వెనుక కూర్చున్న అఖిల్ ఎగిరిపడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. కొన ఊపిరితో ఉన్న అఖిల్‌ను జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా, ద్విచక్రవాహనం నడుపుతున్న అశోక్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. మృతుడు అఖిల్ తండ్రి ఠాకురియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పల్స్ పోలియోను సక్సెస్ చేయండి

కురవి, ఫిబ్రవరి 28 : పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిడీఎంఅండ్‌హెచ్‌వో అంబరీష్ అన్నారు. గుండ్రాతిమడుగు సబ్‌సెంటర్, బలపాల పీహెచ్‌సీని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్‌పోలియోపై దృష్టిపెట్టి మైగ్రేట్ చిల్డ్రన్, ఇటుకబట్టీలు, హైరిస్క్ ఏరియాల్లోని చిన్నారులను గుర్తించి తప్పక పోలియోచుక్కలు వేయాలన్నారు.వైద్యాధికారి స్రవంతి, సీహెచ్‌వో కృష్ణార్జునరావు, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, చందు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సమ్మక్క, సారలమ్మ తిరుగువారం

గూడూరు, ఫిబ్రవరి28 : చింతలగట్టు వట్టివాగు సమ్మక్క-సారలమ్మకు తిరుగువారం పండుగను బుధవారం నిర్వహించారు. సమ్మక్క ప్రధాన పూజారులైన దారం సిద్ధుతో పాటు ప్రధాన వడ్డెలు నీటితో గుడిని శుద్ధి, అమ్మవారి పీఠాన్ని గద్దెను పుట్టమట్టితో అలికారు. అమ్మవారి గంటలు, వస్త్రాలను ఉతికి శుద్ధి చేశారు. అనంతరం ఆడపడుచులు సమ్మక్క శక్తిపీఠం గద్దెకు పసుపు, కుంకుమలతో ముగ్గులు వేసి, అలంకరించారు. పూజారులు, వడ్డెలు కలిసి అమ్మవారికి ధూప, దీపాలతో పూజలు చేశారు. భక్తులందరిని సల్లంగా చూడాలని వేడుకున్నారు.

మట్టేవాడలో సారలమ్మ గుడిలో పూజారులు తిరుగువారం పండుగను నిర్వహించారు. ఆలయాన్ని శుద్ధి చేసి ముగ్గులతో అలంకరించారు. ప్రధాన పూజారి వెంకన్న అమ్మవారి వస్త్రాలను, దీపాంతులను శుద్ధి చేశారు. సారలమ్మ వడ్డెల కుండను పసుపు, కుంకుమలు వేసి అలంకరించారు. వెంకన్న సారలమ్మకు పూజలు చేశారు.

సూర్యుడి గుట్ట వద్ద..

సమ్మక్క గుడిలో తిరుగువారం పూజలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం సమయంలో సమ్మక్క పూజారులు సూర్యుడి గుట్టవద్దకు పసుపు, కుంకుమ, బెల్లంపానకం, కల్లు, సారలను తీసుకువెళ్లారు. జాతర సమయంలో సమ్మక్కను గుట్టపై నుంచి గద్దెకు తీసుకు వచ్చే దారి మధ్యకు వెళ్లి అక్కడ అమ్మవారి ఆచారంగా ప్రధాన పూజారి సిద్దు పూజలు చేశారు. నైవేద్యంగా మొక్కులు చెల్లించారు.


చింతలగట్టులో వనదేవతలకు బోనం సమర్పించేందుకు వెళ్తున్న వడ్డెలు, పూజారులు

మొక్కుల చెల్లింపు..

వట్టివాగు సమ్మక్క-సారలమ్మ జాతరలో తిరుగువారం పండుగ సందర్భంగా గుడిలో అమ్మవారికి మొక్కులు చెల్లించారు. బోనాలు చేసి అమ్మవారికి ఆరగించారు. పూజారులు, భక్తులు తలనీలాలు సమర్పించారు. దారం సిద్ధు కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. పూజారులు ఆదివాసీల ఇండ్లలో తిరుగువారం పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధు, జాతర కమిటీ అధ్యక్షుడు పెనక నాగయ్య, పూజారులు, జాతర నిర్వాహకులు ఈసం సహాదేవులు, కారం లక్ష్మయ్య, వాసం భద్రయ్య, తాటి సుధాకర్, సనుప వీరస్వామి, పూనెం జనార్ధన్, దారం నరేష్, సిద్దబోయిన కోటయ్య, వట్టెం వజ్జయ్య, దారం సాంబరాజు, పూనెం అశోక్, ఈసం భద్రమ్మ, బిజ్జ బుచ్చమ్మ, దారం రాము, వాసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.5.01 లక్షలు ..

వట్టివాగు సమ్మక్క-సారలమ్మ జాతరలో 5 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం చింతలగట్టులో హుండీ లెక్కింపు చేయగా రూ.5.01 లక్షల ఆదాయం వచ్చినట్లు పూజారుల కమిటీ అధ్యక్షుడు సిద్ధు, జాతర కమిటీ అధ్యక్షుడు పెనక నాగయ్య, పూజారుల కమిటీ ప్రధాన కార్యదర్శి కారం లక్ష్మయ్య తెలిపారు.

బీజేపీ గెలుపుతోనే యువతకు ఉజ్వల భవిష్యత్

- పార్టీ నేతలు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, మార్తినేని ధర్మారావు

మరిపెడ/గార్ల/కేసముద్రం, ఫిబ్రవరి28 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థుల గెలుపుతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, క్రమశిక్షణ సంఘం చైర్మన్ మార్తినేని ధర్మారావు అన్నారు. ఈనెల 25న భద్రాచలం నుంచి ప్రారంభమైన విజయ సంకల్పయాత్ర బుధవారం మరిపెడకు చేరుకుంది. కన్యాకాపరమేశ్వరి మందిరం దగ్గర పార్టీ కార్నర్ మీటింగ్ జరుగగా, వారు పాల్గొని మాట్లాడారు. గార్ల మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. తొలుత సీతంపేట రోడ్డును ప్రారంభమైన ర్యాలీ మసీదుసెంటర్, గాంధీపార్కు, మెయిన్‌బజార్ నుంచి నెహ్రూసెంటర్ వరకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో మాజీమంత్రి విజయరామారావు, యాప సీతయ్య, జిల్లా పార్టీ అధ్యక్షుడు యమంచిలి వెంకటేశ్వర్లు, గుగులోత్ దేవిక, సంగీత, గాదె రాంబాబు, ధర్మారపు వెంకన్న, బుల్లెట్ కృష్ణ, హుస్సేన్‌నాయక్, గోపీకృష్ణ, సుధాకర్, లింగంనాయక్, బోయిని యాకన్న, బింగీ రమేశ్, మాచెర్ల నవీన్, బాలునాయక్, రంగు కిరణ్, విమల్ కుమార్ జైన్, సీతంపేట ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి, జశ్వత్‌ఠాకూర్, నాగరాజు, దేవానాయక్, అజ్మీరా రాముునాయక్, మహేష్, కేసముద్రం బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పొదిల నర్సింహారెడ్డి పాల్గొన్నారు.


గార్లలో మాట్లాడుతున్న మార్తినేని ధర్మారావు

అభివృద్ధి పథంలో భారత్..

- డోర్నకల్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని మాజీమంత్రి విజయరామారావు అన్నారు. డోర్నకల్‌లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్పయాత్రలో ఆయన మాట్లాడారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు యలమంచిలి వేంకటేశ్వర్‌రావు, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, రామకృష్ణ, భూక్య సంగీత, గుగులోతు దేవిక, దేవాసింగ్‌నాయక్, బాసాని నాగేష్, గణేష్‌నాయక్, రెహమాన్, ఉపేందర్, రాయల రాంబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో వర్గాలు కొత్తేమి కాదు

- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం, ఫిబ్రవరి28 : కాంగ్రెస్‌లో వర్గాలు ఇప్పుడు కొత్తగా పుట్టినవేమి కాదు.. నెహ్రూ హయాం నుంచే వస్తున్నాయి.. జిల్లా అధ్యక్షుడికి చేర్చుకోవటమే తప్ప తీసేసే అధికారం లేదు. ఒకవేళ ఎవరైనా తప్పుచేస్తే చర్యలు తీసుకునే అధికారం కేవలం పార్టీ క్రమశిక్షణ కమిటికే మాత్రమే ఉంటుందంటూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వ్యాఖ్యలు చేశారు. నెల రోజుల క్రితం జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్ రెడ్డి సస్పెండ్ చేసిన నేత భూక్య ప్రవీణ్‌నాయక్‌ను బుధవారం ఎమ్మెల్యే గంధంపల్లిలో కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డిపై సంచనల వ్యాఖ్యలు చేశాడు. జిల్లా అధ్యక్షుడికి పార్టీలో చేర్చుకోవటం తప్ప తీసేసే అధికారం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా తనకు తెలియపర్చకుండా చర్యలు తీసుకోవటాన్ని వ్యతిరేకిస్తున్నానన్నారు. కొందరి మాటలు విని చర్యలు తీసుకోవటం చూస్తుంటే జిల్లా అధ్యక్షుడి తప్పిదమే కనపడుతుందన్నారు. రానున్న ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఇలాంటి చర్యలు పార్టీకి నష్టాన్ని చేకూర్చే అవకాశాలున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలపర్చుకోవాలి తప్ప దిగజార్చుకోవద్దని సూచించారు. ఒకవేళ ఏ నాయకుడైనా తప్పుచేస్తే చర్యలు తీసుకోవటానికి క్రమశిక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్తే బాగుండేదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. జిల్లా అధ్యక్షుడు నిర్ణయం స్వాగతించే విధంగా లేదని అభిప్రాయపడిన ఎమ్మెల్యే ప్రవీణ్ నాయక్ తిరిగి పార్టీలో యథావిధిగా కొనసాగుతాడని స్పష్టం చేశాడు. కార్యక్రమంలో స్థానిక నేతలతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


గంధంపల్లిలో మాట్లాడుతున్న కోరం కనకయ్య

దేశవ్యాప్తంగా సోలార్ రూఫ్‌టాప్ పథకం అమలు

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 28 : దేశవ్యాప్తంగా సోలార్ రూఫ్‌టాప్ పథకాన్ని కేంద్రప్రభుత్వం అమలు చేస్తోందని తపాలశాఖ వరంగల్ డివిజన్ పర్యవేక్షకుడు ఎస్‌వీఎల్‌ఎస్.రావు అన్నారు. ఇందులో భాగంగా వినియోగదారుల ఇళ్లపై కప్పులపై సోలార్‌ప్లేట్లను అమర్చనున్నారని చెప్పారు. మహబూబాబాద్ హెడ్ పోస్టాఫీసులో నెలకు రూ.300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్యగర్ ముఫ్ట్ బిజిలి యోజన పథకం బుధవారం రిజిస్ట్రేషన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఇళ్లకు సబ్సిడీతో సోలార్‌రూఫ్ ప్లాంట్లను నిర్మించి ఇచ్చి నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే ఈ పథకానికి పోస్టాఫీసు ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్‌లు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ పథకంకు రూ.1.80 లక్షలు కాగా ఇందులో రూ.78 వేలు సబ్సిడీ ఉంటుందని, మిగిలిన రూ.1.08 లక్షల కూడా లోన్ ఇస్తారని, అది చెల్లించాలని చెప్పారు. ఆసక్తి కలిగినవినియోగదారులు పోస్టల్ సిబ్బందికి తమ వివరాలను అందిస్తే వారు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని వివరించారు. ఆన్‌లైన్‌లో నమోదయ్యాక సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తారని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సహాయ పర్యవేక్షకుడు ఎల్.సైదానాయక్, హెడ్ పోస్ట్‌మాస్టర్ పెండ్ర రాంచందర్, జి.సుధాకర్, బి.ప్రశాంత్ పాల్గొన్నారు.

పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఫిబ్రవరి 28 : మహబూబాబాద్ మండలంలోని బాబునాయక్‌తండాలో నకిలీ వరి విత్తనాలు వేసి తీవ్రంగా నష్టపోయామని ఇటీవల ఆందోళనలు, ధర్నాలు చేసిన రైతుల పొలాలను వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, మల్యాల కేవీకే శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయాధికారుల బృందం బుధవారం పరిశీలించింది. ఈ సందర్భంగా పొలాలు, మొక్కల కాడలను, వరి కంకులను స్వయంగా పరిశీలించారు. రైతులు కొనుగోలు చేసిన తేదీ, నారు పోసిన తేదీ, నాట్లు వేసిన తేదీ, ఏఏ ఎరువులు వాడారో.. అన్న విషయాలను శాస్త్రవేత్తల బృందం రైతులను అడిగి తెలుసుకున్నారు. మరోవారం రోజుల్లో వీటికి సంబంధించిన టెస్ట్ రిపోర్టులను తెలియపరుస్తామని శాస్త్రవేత్తల బృందం రైతులకు హామీ ఇచ్చింది. ఈ బృందంలో వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరి ప్లాంట్ బ్రీడర్ శాస్త్రవేత్త బి.సతీష్‌చంద్ర, కేవీకే కోఆర్డినేటర్ మాలతి, మహబూబాబాద్ డివిజన్ ఏడీఏ లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.

మొక్కలు లేకుండానే బిల్లులు

కేసముద్రం, ఫిబ్రవరి 28 : మండలంలోని జాతీయ ఉపాధి హామీ పథకం పనుల సామాజిక తనిఖీ నివేదికలపై ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, అడీషనల్ పీడీ శాంతకుమారి, డిస్ట్రిక్ట్ విజిలెన్స్ కమిటీ అధికారి యాకూబ్, ఎంపీడీవో వివేక్‌రాం, ఎస్‌ఆర్‌పీ సురేష్ పాల్గొన్నారు. గ్రామాల్లో సమాజిక తనిఖీలు, మండల స్థాయిలో ప్రజావేదికపై గ్రామాల్లో ఎలాంటి సమాచారంలేదని, సమావేశంలో కనీసం తాగేందుకు తాగునీటి సౌకర్యం కల్పించలేదని, ప్రజావేదికలో ఒకే ఒక్క మైక్ ఏర్పాటు చేయడంతో ఎవరు ఏంసమాధానం చెబుతున్నారో అర్థం కావడంలేదని సీపీఎం నాయకుడు బొబ్బాల యాకూబ్‌రెడ్డి ఆరోపించారు. ఈ తనిఖీల్లో మొక్కలు పెట్టినట్లు బిల్లులు డ్రా అయినప్పటికీ వాస్తవంగా మొక్కలు లేనట్లు చాలా గ్రామాల్లో గుర్తించారు. ఈ బిల్లులపై పదిశాతం జరిమానాగా సంబంధిత ఉపాధి హామీ సిబ్బందికి విధించారు. సాయంత్రం వరకు కేసముద్రం స్టేషన్, సబ్‌స్టేషన్ తండా, గాంధీపురం, తాళ్లపూసపల్లి, సర్వాపురంతండా గ్రామాల వివరాలను పరిశీలించారు.

కేసముంద్రం మండలంలోని 40 గ్రామాల నివేదికల తనిఖీలకు మరో రెండు రోజులు పట్టే అవకాశం ఉన్నట్లు ఎంపీడీవో వివేక్‌రాం తెలిపారు.

'రైతులు వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి'

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 28 : ఆయిల్‌పామ్ పంటను సాగు చేస్తున్న రైతులు నీటి యాజమాన్యం పద్ధతులతో పాటు వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయిల్‌ఫెడ్ జిల్లా ఇన్‌చార్జి రాములు అన్నారు. బుధవారం హరిపిరాలలో ఆయిల్‌పామ్ పంటలను పరిశీలించి వేసవిలో రైతులు పాటించాల్సిన మెలుకువలపై అవగాహన కల్పించారు. సాగు చేసిన పంటను విక్రయించుకోవడానికి గోపాలగిరిలో పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కోఆర్డినేటర్ రంజిత్, రైతులు నర్సింహారెడ్డి, జగదీష్‌చందర్ రెడ్డి, కడుదుల రాజేష్, నర్సమ్మ, ఐలయ్య పాల్గొన్నారు.

సీఎంతోనే పేదలకు సంక్షేమ పథకాలు

మరిపెడ, ఫిబ్రవరి 28 : సీఎం రేవంత్‌రెడ్డితోనే పేదలకు సంక్షేమ పథకాలు వర్తిస్తాయని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. బుధవారం మరిపెడ మండల్ పరిషత్ ఆఫీస్‌లో మండలంలోని 36మందికి కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరు కాగా, ఆయన వాటిని పంపిణీ చేశారు. మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్, సునావత్ రాధ, ఎమ్మార్వో సైదులు, ఆర్‌ఐ నందా పాల్గొన్నారు.

కొమ్ములవంచలో పట్టపగలే చోరీ

నర్సింహులపేట, ఫిబ్రవరి 28 : కొమ్ములవంచలో పట్టపగలే ఓ ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో దాచిపెట్టిన నగదును గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం చోరీకి పాల్పడ్డారు. ఎస్సై జి.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన కొత్తపల్లి సైదులు దంపతులు ఇంటికి తాళంపెట్టి నర్సింహులపేటలో ఓ వివాహానికి హాజరై తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటితాళం పగలగొట్టి ఉంది. దీంతో ఇంటిలోపలి గదిలోని బీరువా తెరిచి చూడగా అందులో దాచిపెట్టిన రూ.లక్ష అపహరణకు గురైనట్లు గుర్తించారు. బాధితుడు సైదులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు తొర్రూరు నుంచి క్లూస్ టీం ఘటన స్థలానికి రప్పించారు. వేలుముద్రలు, ఆధారాలు సేకరిస్తున్నామని, త్వరలో నిందితులను పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

టెన్త్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

చిన్నగూడూరు, ఫిబ్రవరి 28 : పదో తరగతిలో ప్రతీ విద్యార్థి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. బుధవారం మండలంలోని జయ్యారం ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాన్ని పలు ప్రశ్నలువేసి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు ఉషశ్రీ, ఉపాధ్యాయులు తేజోన్నతరెడ్డి, ఉపేందర్, ఫిరోజ్, రామ్మోహన్‌రెడ్డి, కిషన్, నవీన్, రహీమున్నీసా, శ్రీనివాస్ ఉన్నారు.

సీతారాంపురంలో గడ్డివామి దగ్ధం

డోర్నకల్, ఫిబ్రవరి28 : మండలంలో తహసీల్దార్ బంజర గ్రామపంచాయతీ శివారు సీతారాంపురంలో బుధవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డివాము దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన తిరుమల్‌రావు అనే రైతుకు చెందిన గడ్డివాముకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. ఇది గమనించిన స్థానికులు అప్రమత్తమై నీటితో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికి గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. దీంతో తమకు రూ.50 వేల నష్టం వాటిల్లిందని రైతు తిరుమల్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.

నకిలీ కలుపు మందు పిచికారితో వరికి నష్టం

నర్సింహులపేట, ఫిబ్రవరి 28 : కలుపు నివారణకు మందుకొడితే.. కలుపుతో సహా పొలం వరిగంటలు సైతం ఎండిపోయిన ఘటన నర్సింహాపురం బంజరలో బుధవారం వెలుగులోకి వచ్చింది. బాధితుడు నెమ్మరబోయిన సత్యం దంపతుల కథనం ప్రకారం. బాధితుడు నెమ్మరబోయిన సత్యంకు 3.20 ఎకరాల సాగుభూమి ఉన్నది. ఈ రబీ సీజన్‌లో రెండు ఎకరాల్లో వరిని సాగు చేశాడు. పొలంలో కలుపు నివారణకు ఈనెల 27న కలుపు గంటలు తీసుకొని మరిపెడలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో సంప్రదించాడు. కలుపుగంటలు పరిశీలించిన ఫర్టిలైజర్ యజమాని ఐజుకి 150ఎంఎల్, సూపర్ స్టార్ ఒక లీటర్ మందులను 20 లీటర్లు చేసి పంటపై పిచికారి చేయాలని బాధిత రైతుకు రూ.1,400ల ఖరీదుకు ఇచ్చాడు. ఆ రెండుమందుల మిశ్రమాన్ని బుధవారం ఉదయాన్నే పంటపై పిచికారి చేసిన కొద్ది వ్యవధిలోనే కలుపుతో సహా వరిగంటలు సైతం మాడిపోవడం చూసి ఆందోళన చెందాడు. ఎకరానికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి పెట్టి వరి సాగుచేస్తే మధ్యలోనే జరిగి పెట్టుబడితో సహా పంటదిగుబడి అంచనా వేస్తే రూ.1.50 లక్షలు నష్టం వాటిల్లిందని బాధిత రైతు దంపతులు బోరున విలపించారు. నకిలీ మందులను సరఫరా చేస్తున్న ఫెర్టిలైజర్ యజమానితో పాటు కంపెనీపై చర్యలు తీసుకోవాలని రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం : ఏడీఏ శోభన్‌బాబు

నకిలీ మందులను విక్రయిస్తే ఉపేక్షించేది లేదు. కలుపు నివారణ మందులకు బదులు ఇంకేమైనా ఇచ్చి ఉండవచ్చు. బాధిత రైతు ఫిర్యాదు చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

అనుమతి లేకుండా చెల్లింపులు చేయలేదు

- మానుకోట మునిసిపల్ కమిషనర్ రవీందర్

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 28 : అనుమతులు లేకుండా మునిసిపల్ కార్యాలయం నుంచి కాంట్రాక్టర్లకు ఎలాంటి చెల్లింపులు జరుగలేదని మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ నోముల రవీందర్ అన్నారు. కౌన్సిల్ తీర్మాణం లేకుండా జనరల్‌ఫండ్ నుంచి ఎస్‌ఎఫ్ గ్రాంట్ పనులకు ఎలా చెల్లింపులు చేశారని సీపీఐ కౌన్సిలర్లు చేసిన ఆరోపణల నేపథ్యంలో మునిసిపల్ కార్యాలయం నుంచి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మహబూబాబాద్‌లో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం ఎంఏఅండ్‌యూడీ డిపార్ట్‌మెంట్ జిల్లా కలెక్టర్, పాలకవర్గం, పురపాలక సంఘం పరిపాలన పరమైన మం జూరు పొందిన తర్వాత మాత్రమే టెండర్లకు సంబంధించిన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వైకుంఠధామాలకు రాష్ట్రప్రభుత్వం నుంచి నిధులు విడుదల కానందున పనులు పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లకు నిధులు అవసరం ఉన్నందున మునిసిపల్ జనరల్ ఫండ్ నుంచి కలెక్టర్ నోట్ ఆమో దం ద్వారా చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. ఈ చెల్లింపుల్లో ఒకదానికి కౌన్సిల్ ఆమో దం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇలా చెల్లింపులు చేయడం ద్వారానే కాంట్రాక్టర్లు పనులు పూర్తిచేశారని, అనుమతి లేకుండా ఎటువంటి చెల్లింపులు కార్యాలయం ద్వారా జరుగలేదని మునిసిపల్ కమిషనర్ వివరించారు.

ఉమ్మడి జిల్లా మార్కెట్ల బడ్జెట్ పరిశీలన సమావేశం

కేసముద్రం, ఫిబ్రవరి 28 : కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 17 మార్కెట్లకు 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్ పరిశీలన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు (ఆర్‌జేడీఎం) ఈ.మల్లేషం, ప్రాంతీయ ఉపసంచాలకుడు (ఆర్‌డీడీఎం) ఎ.రాజు, జిల్లా మార్కెటింగ్ అధికారి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో వివిధ మార్కెట్లకు కేటాయించే బడ్జెట్‌ను పరిశీలించి, ఆమోదం కోసం ఉన్నతాధికారులకు పం పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వర్ రావు, గ్రేడ్-3 కార్యదర్శి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కొత్తపేటలో వివాహిత ఆత్మహత్య

బయ్యారం, ఫిబ్రవరి28 : ఓ వివాహిత బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం కొత్తపేటలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. కొత్తపేటకు చెందిన అప్పయ్య-రేణుక దంపతుల కూతురు శైలజ అనంతారం గ్రామానికి చెందిన సంతోష్‌ను ఏడాది క్రితం ప్రేమవివాహం చేసుకుంది. కార్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న సంతోష్ భార్యతో కలిసి హైదరబాద్‌లో నివాసముంటున్నాడు. ఇటీవల వారం రోజుల కిత్రం సంతోష్, శైలజలు కుటుంబసభ్యులతో కలిసి దైవదర్శన నిమిత్తం తిరుపతి వెళ్లారు. అక్కడ ఏమి జరిగిందో ఏమో తెలియదు కాని, తిరుగు ప్రయాణంలో శైలజ కొత్తపేటలోని తన పుట్టింటికి రాగా.. సంతోష్ తనగ్రామమైన అనంతారం వెళ్లాడు. ఈ క్రమంలోనే శైలజ (27) బుధవారం తమ పుట్టినింటి సమీపంలోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఇదిలా ఉండగా మృతురాలి భర్త వ్యక్తిగత పని నిమిత్తం బెంగళూరు వెళ్లడం, కుటుంబసభ్యులు ఇంకా ఫిర్యాదు చేయకపోవటంతో మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రిలోని శవపరీక్షలో భద్రపరిచినట్లు ఎస్సై ఉపేందర్ వెల్లడించారు. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు సాగించనున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి


గణపతి (ఫైల్)

గూడూరు, ఫిబ్రవరి28 : సోమ్లతండాకు చెందిన బానోత్ గణపతి (40) రోడ్డు ప్రమాదంలో మంగళవారం రాత్రి మృతి చెందారు. ఎస్సై నగేష్ తెలిపిన వివరాల ప్రకారం. సోమ్లతండాకు చెందిన గణపతి ఇంటివద్ద ఉండగా బంచరాయితండాకు చెందిన బానోత్ నరేష్, రమేష్ ఇరువురి కలిసి తమ ద్విచక్రవాహనంపై గణపతిని ఎక్కించుకుని గూడూరులోని ఓమెడికల్ షాపుకు వెళ్తుండగా, బైక్ అదుపుతప్పి కిందపడ్డారు. ఈ ఘటనలో గణపతి తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. నరేష్, రమేష్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం గూడూరు ప్రభుత్వఆస్పత్రికి తరలించారు. మృతుడు గణపతి తండ్రి బానోత్ బొంద్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. మృతుడికి భార్య రజిత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

రేపటినుంచి ఉచిత కరెంట్ జీరో బిల్లు

- విద్యుత్ ఎస్ఈ నరేష్

మహబూబాబాద్, ఫిబ్రవరి 28 (ఆంధ్రజ్యోతి) : నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు తెల్ల రేషన్ కార్డు ఉండి అర్హులైన వారికి మార్చి ఒకటి నుంచి గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు జీరో బిల్ ఇస్తామని సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహజ్యోతి పథకం పొందేందుకు అర్హులైన వారు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోకుండా ఉంటే లేదా ప్రజాపాలన దరఖాస్తులో ఏమైనా వివరాలు సరైనవి లేక లబ్ధిపొందక పోయిన తమ పరిధిలోని ఎంపీడీవో, మునిసిపల్ కార్యాలయాల్లో విద్యుత్ కనెక్షన్ నెంబరు, తెలరేషన్ కార్డుతో అనుసంధానమైన ఆధార్‌కార్డుతో కలిపి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. గృహజ్యోతి పథకం అర్హత కలిగిన విద్యుత్ వినియోగదారులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మీరు సమర్పించిన దరఖాస్తు ధ్రువీకరించిన తర్వాత మాకు నమోదు కోసం పంపిస్తారని వివరించారు. అర్హత కలిగిన వారికి సవరించి జీరో బిల్ అందజేయడం జరుగుతుందన్నారు. ఒక వేళ దరఖాస్తు పెండింగ్‌లో ఉంటే పరిశీలన అయ్యేంత వరకు బిల్లు వసూలుపై చర్యలుండవని చెప్పారు.

చీన్యనాయక్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ

ఇనుగుర్తి, ఫిబ్రవరి28 : కన్నతండ్రిపై ప్రేమ, ఆప్యాయత, అనురాగంకు గుర్తుగా చీన్యతండా గ్రామపంచాయతీకి చెందిన చీన్యనాయక్ కుమారులు హరిచంద్, రాంజీనాయక్, రావోజీనాయక్‌తో పాటు మరో కుమారుడు కలిసి చీన్యతండాలో తండ్రి చీన్యనాయక్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా మహబూబాబాద్ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ హాజరై చీన్యనాయక్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్, మర్రి రంగారావు, జడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, దీకొండ వెంకన్న పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ డీఎఫ్‌వోగా కిష్టాగౌడ్


కిష్టాగౌడ్

నెహ్రూసెంటర్, ఫిబ్రవరి 28 : మహబూబాబాద్ అడిషనల్ ఇన్‌చార్జ్ డీఎఫ్‌వోగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎఫ్‌వోగా పనిచేస్తున్న కిష్టాగౌడ్ మహబూబాబాద్ జిల్లాకు వస్తున్నారు. మహబూబాబాద్ డీఎఫ్‌వోగా పనిచేసిన రవికిరణ్ మీసేవ కమిషనర్‌గా పదోన్నతిపై వెళ్లారు. ఆయన స్థానంలో ఆమ్రాబాద్ ఎఫ్‌డీవోగా పనిచేస్తున్న బట్టుల విశాల్ పదోన్నతిపై డీఎఫ్‌వోగా నియమితులైన విషయం తెలిసిందే. ఫారెస్టు పరిరక్షణ కొరకు డెహ్రాడూన్‌లో జరుగుతున్న కార్యక్రమంలో నూతనంగా నియమితులైన విశాల్ డీఎఫ్‌వో పాల్గొంటున్నారు. అతను బాధ్యతలు స్వీకరించేందుకు మరో 15 రోజులు సమయం ఉండడంతో ఆయన స్థానంలో ఇన్‌చార్జ్ డీఎఫ్‌వోగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎఫ్‌వోగా పనిచేస్తున్న కిష్టాగౌడ్‌ను మహబూబాబాద్ ఇన్‌చార్జ్ డీఎఫ్‌వోగా బాధ్యతలు ఇస్తూ ఆర్‌ఎం డోబ్రియల్, ప్రిన్సిపల్ చీఫ్, కన్జర్‌వేటర్ ఆఫ్ ఫారెస్టు ఉత్తర్వులు జారీ చేశారు.

ఇంటర్ వార్షిక పరీక్షలు షురూ

(5వ పేజీ తరువాయి)

ప్రశ్నాపత్రాలను 9గంటలకే విద్యార్థులకు అందజేసి 12 గంటల తర్వాత విద్యార్థులను పరీక్ష కేంద్రాల నుంచి బయటకు పంపించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఆందోళనలు జరుగకుండా ప్రతీ సెంటర్ వద్ద ఇద్దరు కానిస్టేబుళ్లను నియమించి, ఎస్సైల పర్యవేక్షణలో 144 సెక్షన్‌ను అమలు చేశారు.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్..

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, నలంద కళాశాలల పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ డేవిడ్ సందర్శించి విద్యార్థులకు కల్పించిన వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఏ ఆందోళన, అపోహలకు లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచిం చారు. కాగా, జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ జిల్లా కేంద్రంలోని వివేకానంద, నలంద, బాలికల జూనియర్ కళాశాలల పరీక్ష కేంద్రాలను సందర్శించారు. జిల్లా పరీక్షల కమిటీ బృందం, ఫ్లైయింగ్ స్క్వాడ్‌తో పాటు సిట్టింగ్ స్క్వాడ్‌లు, కస్టోడియన్, జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మాల్‌ప్రాక్టీస్, డిబార్ జరుగలేదని డీఐఈవో తెలిపారు.

ఆలస్యంతో నలుగురు వెనక్కి..

నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతిం చేది లేదన్న నిబంధనతో ఆలస్యంగా వచ్చిన నలుగురిని వెనక్కి వెళ్లిపోయారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానికి ఒక విద్యార్థినీ, ఇద్దరు విద్యార్థులు, తొర్రూరులోని ఓ పరీక్ష కేంద్రం వద్దఒక విద్యార్థి మొత్తం 4 గురు ప్రారంభ సమయానికంటే ఆలస్యంగా రావటంతో సిబ్బందిలోనికి అనుమతించలేదు. దీంతో విద్యార్థులు వెనుదిరిగిపోయారు.

ఆంధ్రజ్యోతి Classifieds
Wanted Real Estate Health Beautician Jobs For Sale

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. జీతం : 13,000 – 16,000/-. సంప్ర॥ 8688072125
AJW-177071

WANTED
★ Wanted Teachers to teach 1st to 7th Mathematics, Science and Social studies, Salary is negotiable. Cont : Sunrise Grammar H.S. Cell : 9849732556, 7337599229
AJW-177822

WANTED
★ Wanted PRO's for Degree and Junior College Admissions (20 Years Experience) Cont : 8121554649, 9391660036
AJW-14203

WANTED
★ హన్మకొండ, వరంగల్‌లోని లాడ్జ్‌లో పనిచేయుటకు హౌస్ కీపింగ్ కావలెను. జీతం : 10,000/-. సంప్ర॥ 9515534726
AJW-177968

WANTED
★ URGENT REQUIREMENT FOR ICICI, HDFC, AXIS, INDUSIND BANK'S LOANS. NEED EXP. & FRESHER FEMALE TELE-CALLERS, SAL.+INC. ETC., JOB LOCATION : HNK, CONT : +91 8712312528.
AJW-7088

WANTED
★ Wanted Watchman 8 am to 8 pm, O.P. Girl 11 am to 8 pm, GNM's & Sweepers. Cont : Balaji Hospital, Opp : Ram Laxman Theaters, SVN Road, Warangal. Cell : 9849070601, 9700334443, 8328267339.
AJW-16920

WANTED
★ ఒమేగా హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనము. జీతం: 20k. Ph: 8977639662, 8977639663
AJH-14152

BUILDING FOR SALE
★ హన్మకొండ రాంనగర్‌లో 300 చ.గ.ల G+2 3ఫ్లోర్ గల కొత్త బిల్డింగ్ EACH FLOOR 2200Sft. తో అమ్మకానికి రెడీగా ఉంది. సం.ప్ర.॥ 9849385402
AJW-5842

BUILDING FOR SALE
★ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ అండర్ బ్రిడ్జ్ మధ్యన ఉన్న 100 ఫీట్ల మెయిన్ రోడ్‌కు 85 చ.గ.ల (10.5x73) G+1 బిల్డింగ్ అమ్మబడును. సం॥ప్ర॥ 8919221927.
AJW-3071

PROPERTY TO RENT
★ HNK, TO-LET: 2BHK, సెంట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా కిరాయికి ఇవ్వబడును. Cont: 7330914414
AJH-01562

ఉపాధి అవకాశం
★ యువతి యువకులకు ఉపాధి, మీ గ్రామంలో ఉంటూ తక్కువ పెట్టుబడితో 15 రకాల వెజ్, 5 రకాల నాన్ వెజ్ పచ్చళ్ళ వ్యాపారం చేస్తూ నెలకు 15 నుండి 30 వేల వరకు ఆదాయం పొందే అవకాశం. సంప్ర॥ 8143909459
AJW-13099

B.Sc., NURSING ADMISSIONS
★ B.Sc., NURSING (Boys & Girls) Admissions available 2023-2024, at Medha Institute of Nursing & Diagnostic Sciences, Near Relief Hospital, Paidipally, Warangal. NO EAMCET, NO NEET, Only 10+2. Contact (or) Whatsapp : 8801456289 & 7675882992
AJW-0352

FURNICHER FOR SALE
★ G.P MESS హోటల్ ఫర్నీచర్ అమ్మబడును. ఎర్రగట్టు గుట్ట సంప్రదించండి సెల్ : ✆ 9705864281
AJM-10595

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడిఓటి

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013, 8978510273, 8341725534
వరంగల్ 9985406505, 9985406150
జనగామ 9866431354
మహబూబాబాద్ 9849814336
భూపాలపల్లి 9985401232
తొర్రూర్ 9985408003
పరకాల 9985411677
నర్సంపేట 9985418040